



NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

ఒక మనిషి
గొప్పతనం అతని
మెదడులో కాదు
హృదయంలో ఉంటుంది
-మహాత్మా గాంధీ




ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 19-10-2024 | సంపుటి : 15 | సంచిక : 110 | పేజీలు : 12 | వెల : 5/-




# ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపండి

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజాగళం సభ
- ఏపీ నేత ఫ్యాక్టరీ పెట్టడం దురదృష్టకరం
- తెలంగాణ ఉద్యమంలా ఫ్యాక్టరీ రద్దుకు పోరు చేయండి



నీలగిరివార్త – తెలంగాణ బ్యూరోచీఫ్ : నిర్మల్ జిల్లాదిలావర్ పూర్ మండలం దిలావర్ పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య ఏర్పాటుచేయనున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజాగళం పేరుతో దిలావర్ పూర్ మండల కేంద్రంలో రైతులతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు పిఓడబ్ల్యు జాతీయ అధ్యక్షురాలు సంధ్య, ఎమ్మెల్సీ కోదండరాం లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా దిలావర్ పూర్ మండల కేంద్రంలో స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలను మూసి బంద్ పాటించి మద్దతు తెలిపారు. అనంతరం ఇథనాల్ ఫ్యాక్టరీ తరలించే వరకు పోరాటాలు చేస్తామని గ్రామస్తులు, రైతులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకై గ్రామస్తులు కలిసికట్టుగా పోరాడడం మంచి పరిణామమని, ఈ పోరాటాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని, ఇథనాల్ ఫ్యాక్టరీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పీఓడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు సంధ్య మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన విద్యాలయాలను వైద్యశాలలను ప్రభుత్వాలు ఇవ్వడం లేదు కానీ అనవసరమైన ఫ్యాక్టరీలకు మాత్రం అనుమతులు ఇస్తున్నాయని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎలాగైతే సబ్బండవర్ణాలు ఏ విధంగా పోరాడాయో? ఫ్యాక్టరీ రద్దుకు కూడా అదే విధంగా పోరాడాలని, ఫ్యాక్టరీ

మిగతా 2వ పేజీలో...

# రెడ్డితో జాగ్రత్త!



- నేతలతో కేసీఆర్ మంతనాలు
- ప్రతిపక్షాలకు సీఎం ఇచ్చిన మూడు సలహాలతో తంటా
- కాంగ్రెస్, విపక్ష పార్టీలు ఎవరికి వారే ఎత్తుకు పైఎత్తులు?



**నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :** మూసీపై రాజకీయాలు రోజురోజుకు హీటెక్కుతున్న నేపథ్యం. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలపై బీఆర్ఎస్ నేతలు ఏమంటున్నారు? మూసీపై అసెంబ్లీలో చర్చకు కారు పార్టీ నేతలు సిద్ధమవుతారా? ఈ వ్యవహారంలో అధికార పార్టీకి బీఆర్ఎస్ చిక్కినట్టేనా? రాత్రి కేసీఆర్‌తో చర్చల వెనుక ఏం జరిగింది? ఎందుకు బీఆర్ఎస్ నేతలు ఉలిక్కిపడుతున్నారు? ఇవే ప్రశ్నలు తెలంగాణ ప్రజలను వెంటాడు తున్నాయి. తెలంగాణలో మూసీ పునరుజ్జీవంపై రాజకీయాలు హీటెక్కాయి. అధికార కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్ ఎవరికి వారే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. కారు పార్టీ నేతల వ్యాఖ్యలపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి చేసిన సూచనలు స్వీకరించకుంటే ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుంది కారు పార్టీ. మూసీ వ్యవహారం తమను ముంచడం ఖాయమనే చర్చ ఆ పార్టీ నేతల్లో అంతర్గతంగా మొదలైపోయింది. గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మూసీ పునరుజ్జీవనపై వివరణ ఇచ్చారు. దాని గురించి డీటేల్‌గా చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు మూడు సలహాలు ఇచ్చారు. మూసీ పునరుజ్జీవనపై ఏం చేయాల్లో అసెంబ్లీలో సలహాలు ఇవ్వాలన్నది మొదటిది. దీనిపై డీటేల్‌గా సభలో చర్చిద్దామన్నారు. మూసీ పునరుజ్జీవం అడ్డుకున్న నేతలకు మరో సలహా ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. అడ్డుకుంటున్న ముగ్గురు నేతలు కేటీఆర్, హరీష్‌రావు ఎంపీ ఈటల రాజేందర్ మూడునెలలపాటు ఆయా ప్రాంతాల్లో ఉండాలంటూ మెలిక పెట్టారు. ఆ ప్రాంతంలో మీరుంటే ప్రక్షాళన కార్యక్రమాన్ని నిలిపేస్తామని చెప్పకనే చెప్పేశారు. మూడోది ప్రాజెక్టులపై మీరు ఎక్కడికి రమన్నా వస్తానని తేల్చి చెప్పేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆ అవకాశాన్ని కూడా విపక్ష నేతలకు వదిలేశారు. డేట్,టైమ్,ప్లేస్ ఎక్కడైనా,ఎప్పుడైనా సెక్యూరిటీ లేకుండా రావటానికి తాను సిద్ధమేనని కుండబద్దలు కొట్టేశారు. ఈ వ్యవహారాన్ని కేసీఆర్ క్షుణ్ణంగా గమనిస్తున్నారు. గతరాత్రి కేటీఆర్, హరీష్‌రావులను తన ఇంటికి అధినేత పిలిచినట్టు పార్టీ

మిగతా 2వ పేజీలో...





# రేవంత్ ఇక ఆగేట్లు లేరు

- హైడ్రాకు అన్ని పవర్స్, ఇక దూసుకెళ్లటమే!
- హైకోర్టు కూడా అనుకూలం గా తీర్పు చెప్పడంతో స్పీడ్!
- ఢిల్లీ పెద్దలు కూడా రేవంత్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారా?
- మీరు చెప్పినట్లే చేస్తానని అంటూనే మూసీపై పట్టుదల?
- హెచ్ఎండీఏ పరిధిలోపది వేల భవనాలు ఖాళీ చేయించే యోచన?
- ఈ ప్రక్రియ ప్రారంభించే ముహూర్తం ఎప్పుడన్న ఆలోచన?



**నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ నది ప్రక్షాళనను సవాల్ గా తీసుకున్నారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభించడానికి ఆయన రెడీ అయిపోతున్నారు. అందుకే హైడ్రాకు ఆయన అన్ని అధికారులకు చట్టబద్ధంగా కట్టబెడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాలే కాకుండా హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం పది వేల భవనాలను ఖాళీ చేయించే యోచనలో రేవంత్ రెడ్డి ఉన్నట్లే కనపడుతుంది. హైకమాండ్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించడంతోనే రేవంత్ రెడ్డి నిన్న నేరుగా మీడియా సమావేశంలో ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టేశారు. తాను చెప్పదలచుకున్నది చెప్పేశారు. మూసీ పునరుజ్జీవానికి మీరు చెప్పినట్లే చేస్తానని ఒక పక్క అంటూనే మూసీ పునరుజ్జీవం

మిగతా 2వ పేజీలో...

## రేపే మూసీ, మల్లన్నసాగర్ బాధితుల దగ్గరకు పోదాం!

- గన్ మెన్లు లేకుండా రా!
- నేనే కారు నడుపుకుంటూ వస్తా!
- ఇద్దరం కలిసివెళ్దామని సీఎం రేవంత్‌కు హరీష్ సవాల్

2లో



## రేవంత్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తా

- మాజీ మంత్రి కేటీఆర్
- మూసీని మురికికూపంగా మార్చిన పాపం కాంగ్రెస్, టీడీపీదే!
- మూసీపై ప్రభుత్వం సర్వేనే చేయలేదు.
- తను చేసిన పాపం బయటకి రావటంతో ముచ్చెమటలు



2లో

# రేపే మూసీ, మల్లన్నసాగర్ బాధితుల దగ్గరకు పోదాం!

- గన్ మెన్లు లేకుండా రా! నేనే కారు నడుపుకుంటూ వస్తా!
- ఇద్దరం కలిసివెళ్దామని సీఎం రేవంత్ కు హరీష్ సవాల్!
- మూసీ సుందరీకరణ వ్యతిరేకంకాదు బీఆర్ఎస్ ఎప్పుడో ప్రారంభించింది.



**నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్ విసిరారు. మూసీ బాధితుల దగ్గరకు, మల్లన్న సాగర్ కు పోదాం!రేపు ఉదయం 9 గంటల కు నేను సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. గన్ మెన్ లు లేకుండా పోదాం అని సీఎం అన్నారు. నేను కారు నడుపుకుంటూ వస్తాను నా పక్కన కూర్చో! ఇద్దరం కలిసి వెళ్దామని సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి అద్భుత విన్యాసం చూసామని ఇచ్చిన హామీలు దృష్టి మరల్చే విధంగా చేస్తున్నారని ఆగ్రహించారు. హైదరాబాద్ కు మూడు దిక్కులా సముద్రం ఉంది అని సీఎం అంటున్నారని హైదరాబాద్ లో మాత్రమే నగరం మధ్యలో నుంచి నది వెళుతోంది అన్నారని చురకలు అంటించారు. చాలా నగరాల మధ్యలో నది వెళ్తుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షం గా ఉండి ఒక్క సీటు గెలవలేదు అన్నారని కాంగ్రెస్ చాలా రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షం గా ఒక్క సీటు కూడా గెలవలేదని సెటైర్లు పేల్చారు. సీఎం ప్రెస్ మీట్ లో చాలా అబద్ధాలు మాట్లాడారన్నారు.గ్రాఫిక్ హంగులతో సీఎం రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ డ్రీమ్ ప్రాజెక్ట్ ను నిన్న ప్రెస్ మీట్ లోచూపించారని ఆగ్రహించారు. మూసీ సుందరీకరణ కు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని తెలిపారు.మూసీ సుందరీకరణను బీఆర్ఎస్ ఎప్పుడో ప్రారంభం చేసిందన్నారు. దీని పేరుతో పేదల ఇండ్లు కూలగొడతాం అంటున్నారు దానికి మేము వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ నది పునరుజ్జీవనమే తప్ప సుందరీకరణ కాదని ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. విదేశీ కంపెనీ ఇచ్చిన వీడియో చూస్తే మాత్రం న్యూయార్ టైం స్క్వేర్ ను మించిన వెలుగు జిలుగులు, సిడ్నీ ఒపెరా హౌజ్ ను తలదన్నే హైరైజ్ బిల్డింగులు, లండన్ లోని థేమ్స్ నది మీదున్న బ్రిడ్జీ ని మించిన బ్రిడ్జీలు చూపెట్టారని తెలిపారు. ప్రపంచదేశాల్లోఉన్న రివర్ ఫ్రంటులన్నీ ఒక్క దగ్గర వేసి దంచి నూరి ఏఐలో వేసి తీసినట్టున్న పంచవన్నెల దృశ్యాలను చూపించాడన్నారు. నది పునరుజ్జీవనం అంటే సజీవంగా గలగలపారే స్వచ్ఛమైన జలాలు, సుందరీకరణ అంటే మీరు చూపించిన హైటెక్కులు, అద్దాల ఏఐ బిల్డింగులు ఉండవంటూనే ఎన్నెన్నో అందాలను చూయించారని తెలిపారు. ముఖ్యమంత్రి మాట కరెక్టా?కాంట్రాక్టు తీసుకున్న కంపెనీల కన్సార్షియం చూపించింది కరెక్టా? అని ప్రశ్నించారు. మీ ప్రజెంటేషన్ లో రివర్ రెజునెవేషన్ అండ్ రివర్ ఫ్రంట్ అని ఉంది. రివర్ రెజునెవేషన్ అంటే నదీ పునరుజ్జీవనం మరి ఈ ఫ్రంట్ ఏంది? దాని వెనుక దాగి ఉన్న స్టంట్ ఏంది? అని హరీష్ రావు ప్రశ్నించారు.

# రేవంత్ ఇక ఆగేట్లు లేరు

మొదటిపేజీ తరువాయి..

చేయాల్సిందేనని ఆయన నొక్కి చెప్పడంతో ఢిల్లీ పెద్దలు కూడా రేవంత్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కనపడుతుంది. మూసీ ప్రాజెక్టు సుందరీకరణ చేపట్టడమే కాకుండా భవనాలు కోల్పోయిన వారందరికీ పరిహారం అదే స్థాయిలో ఇస్తామని ప్రకటించడం కూడా ఆయన వెనకడుగు వేయనని చెప్పడానికి ఒక కారణంగా చూడాలంటున్నారు. విపక్షాల నోళ్లు మూసివేయించేందుకే మరీ ఛాలెంజ్ లు విసిరారు. ప్రజల బాగోగుల కోసమే తాను చేస్తున్నానని చెప్పుకొచ్చారు. టూరిజం అభివృద్ధి చెందితే రాష్ట్రం కూడా ఆర్థికంగా పురోభివృద్ధి చెందుతుందన్నారు. దీనికి తోడు హైదరాబాద్ పరిధిలో నాలుగో నగరం ఏర్పాటుకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని రేవంత్ రెడ్డి గట్టిగా భావిస్తున్నట్లే కనిపిస్తుంది. హైకోర్టు కూడా హైడ్రాకు అనుకూలంగా తీర్పు చెప్పడం శుభపరిణామంగా భావిస్తున్నారు. మంచి ఆలోచనకు చేయూత ఇవ్వాలని, విమర్శలను పక్కన పెట్టి తనకు అండగా నిలవాలని రేవంత్ రెడ్డి కోరారు. పదివేల ఇళ్లను ఖాళీ చేయించడం అంటే మాటలు కాదు. చాలా మంది ఇళ్ల యజమానులు ఇప్పటికే న్యాయస్థానాలను ఆశ్రయించారు.స్టే ఆర్డర్లు కూడా తెచ్చుకుని ఇళ్లకు తమకు కోర్టు ఆర్డర్ ఉందంటూ ఫ్లెక్సీలు కూడా పెట్టుకున్నారు. అవన్నీ భారీ భవంతుల దగ్గర నుంచి పూరి ఇళ్ల వరకూ ఉన్నాయి. మరి ఏ ఇళ్లను కూలగొడతారో స్పష్టత లేదు కానీ త్వరలోనే ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశముంది. ముహూర్తం కోసమే పరిహారం కూడా భారీ స్థాయిలోనే వారికి ప్రకటించేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారంటే మూసీ ప్రాజెక్టును ప్రెస్టేజ్ గా తీసుకున్నారు. త్వరలో అసెంబ్లీ సమావేశాలు పెట్టి దీనిపై స్పష్టత ఇచ్చే ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. నోటీసులు ముందుగా ఇవ్వడం, కోర్టులను ఆశ్రయిస్తే వాటిని ఖాళీ చేయించడంతో పాటు నిర్వాసితులకు నచ్చ



చెప్పేందుకు కూడా ప్రత్యేకంగా టీంలను రేవంత్ రెడ్డి రెడీ చేస్తున్నట్లు తెలిసింది. కొన్ని ఆక్రమణలను తొలగించినా కొంత అసంతృప్తి తలెత్తినా, నగరంలో అత్యధిక శాతం మంది తమకు అండగా నిలుస్తారన్న అభిప్రాయాన్ని రేవంత్ రెడ్డి బలంగా విశ్వసిస్తున్నట్లుంది.అందుకే ముందుకే అడుగు వేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. మరి ముహూర్తం ఎప్పుడనేది చూడాల్సి ఉంది.

# ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపండి

మొదటిపేజీ తరువాయి..

రద్దుకోసం చేస్తున్న మీ పోరాటం అభినందనీయమని గ్రామ ప్రజలను అభినందించారు. తెలంగాణలోని దిలావర్ పూర్ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు ఫ్యాక్టరీ పెట్టడం దురదృష్టకరమని,ఫ్యాక్టరీ కారణంగా పర్యావరణంకలుషితంఅవుతుందనే విషయం పాలకులకు తెలియదా? అని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ తరలించే వరకు కలిసికట్టుగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీతో కలిగే నష్టాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అధికారులతో సర్వే చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో భారీ బందోబస్తు నిర్వహించారు.





# రెడ్డితో జాగత్త!

మొదటిపేజీ తరువాయి..

వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ముగ్గురు మధ్య చిన్నపాటి చర్చ జరిగిందట.ముఖ్యమంత్రి మాటలపై మీడియా ముందు జాగ్రత్త గా మాట్లాడాలని సలహా ఇచ్చారు పెద్దాయన. మనం ఏం మాట్లాడినా మన మెడకు చుట్టుకునే విధంగా ఉండకూడదన్నది దాని సారాంశం. కేసీఆర్‌తో సమావేశం తర్వాత ఆ ఇద్దరు నేతలు ఆ పార్టీ ఎమ్మెల్యేలతో మాట్లాడారట. మూసీపై ఎలా ముందుకెళ్లాలని చర్చించుకున్నట్లు తెలుస్తోంది.దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే బెటరని సూచన చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో కారు నేతలు ఒకింత టెన్షన్ పడినట్టే కనిపిస్తోందని అంటున్నారు.

# మూసీపై రేవంత్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తా

- మాజీ మంత్రి కేటీఆర్
- మూసీని మురికికూపంగా మార్చిన పాపం కాంగ్రెస్, టీడీపీదే!
- మూసీపై ప్రభుత్వం సర్వేనే చేయలేదు.
- తను చేసిన పాపం బయటకి రావటంతో ముచ్చెమటలు



**నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :** మూసీని మురికికూపంగా మార్చారన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏకీభవించారు. కానీ మూసీని మురికికూపంగా మార్చిన పాపం కాంగ్రెస్, టీడీపీలదేనన్నారు కేటీఆర్. 70 శాతం పారిశ్రామిక వ్యర్థాలు మూసీలోనే కలుస్తున్నాయని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. మూసీ శుద్ధిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన కేటీఆర్.. ఢిల్లీకి మూటలు పంపడం కోసమే సీఎం రేవంత్‌కు మూసీపై ప్రేమ పుట్టికొచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీపై అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడు. నోట్ల రద్దు సమయంలో మోదీ మాటలు మార్చినట్లు మూసీపై రేవంత్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. మూసీ సుందరీకరణ అనే పదం మాట్లాడిందే మొదట రేవంత్‌రెడ్డి. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెప్పింది కూడా రేవంత్‌రెడ్డినే. మూసీపై ప్రభుత్వం అస్సలు సర్వేనే చేయలేదు. తన చేసిన పాపం బయటకి రావటంతో ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పడ్తున్నాయి. గ్రాఫిక్స్ మాయాజాలంతో రేవంత్ అబద్దాలు చెప్పారు' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 19-10-2024





## నల్లమల ఘాట్ రోడ్‌లో ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు







పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 18.

పెద్దదోర్నాల మండలం మోట్ల మల్లికార్జునపురం నందు నల్లమల ఘాట్ రోడ్ లో కలకత్తా నుండి బళ్లారి వైపు వెళుతున్న లారీ, కర్నూలు నుండి శ్రీశైలం వైపు వెళుతున్న అశోక్ లైలాండ్ మినీ లారీ నల్లమల ఘాట్రోడ్లో లారీ రెండు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు ఇద్దరినీ పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యాల కు తరలించారు. ఇద్దరు డ్రైవర్ల దోర్నాల ప్రభుత్వ వైశాల్లో చికిత్స పొందుతున్నారు. దోర్నాల ఎస్.ఐ. వి.మహేష్ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల పోలీస్ మొబైల్ బృందం ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం లేకుండా తొలగించారు. వాహనాలు యధావిధిగా నడుస్తున్నాయి.

## ఫీవర్, లాల్వ సర్వే, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 18.

పెద్ద దోర్నాల మండలం, మోట్ల మల్లికార్జునపురం నందు ఫీవర్, లాల్వ సర్వే, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్నిశుక్రవారం జరిగింది. గిరిజన గూడెంలో డ్రమ్ములలో నిలువ ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఎం.పీ.హెచ్.ఎస్. ఇబ్రాయే ల్, ఎం.పి. హెచ్. ఎస్. రాఘవేంద్రరావు లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరును రాగాలన్నారు. ఇళ్ల ముందు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమలు రాకుండా, దోమలు కొట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకొని డాక్టర్ ఇచ్చిన మందులోనే వాడాలన్నారు. ఇళ్ల ముందు నీరు నిలవ లేకుండా చూసుకోవాలన్నారు. కొబ్బరి బొండాలు నీరు తాగిన తర్వాత, బోండాలను పగలగొట్టి పారేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. బేగం, ఆశ లక్ష్మీదేవి,చెంచు గిరిజనులు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చర్మ కారుడు ఆంజనయ్య మృతి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (18 అక్టోబరు)



ఎమ్మిగనూరు పట్టణం పాత హరిజనవాడకు చెందిన దళిత చర్మకారుడు యస్ ఆంజనయ్య (68) శుక్రవారం ఉదయం 11:00 గంటలకు తన ఇంటి యందు అనారోగ్యంతో మరణించడం జరిగింది యస్.ఆంజనయ్య గత 40 సం వత్సరాల నుండి చెప్పులు తయారీ వృత్తిలో కొనసాగుతూ దళిత చర్మకారుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారు పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించినది ఎమ్మిగనూరు కోపరేటివ్ లెదర్ సొసైటీకి ప్రస్తుతం డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు ఈయన ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని అన్న ఈయన మృతి పట్ల దళిత ప్రజా సంఘాలు ఎస్సీ కాలనీ వివిధ పార్టీల నేతలు విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వర్షానికి కొట్టకపోయిన చిన్న దోర్నాల తీగలేరు బ్రిడ్జి

### అనేక ఇబ్బందులు పడుతున్న వాహన శోధకులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 18.

పెద్ద దోర్నాల మండలం చిన్న దోర్నాల తీగలేరు బ్రిడ్జి ఇటీవల కురిసిన వర్షానికి, వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించడంతో తీగలేరు బ్రిడ్జి ఒకవైపు కొట్టక పోయింది. దీంతో బస్సులు మోటార్ సైకిళ్ళు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాహన శోధకులు అష్ట కష్టాలు పడుతున్నారు. కావున ప్రభుత్వం,నాయకులు, అధికారులు స్పందించి, చిన్న దోర్నాల తీగలేరు బ్రిడ్జికి నిధులు మంజూరు చేసి బ్రిడ్జిని నీర్మించాలని చిన్న దోర్నాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్

పెద్ద దోర్నాల , అక్టోబర్ 18.



మండల కేంద్రమైన పెద్దదోర్నాలో లోని బొగ్గరపు. సత్యవతి కళ్యాణ మండపంలో వైయ స్సార్సీపి నాయకులు పళ్ళ మల్లికార్జున కుమారుని వివాహ మహోత్సవములో పాల్గొని నూతన వధూవరులను ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్ర శేఖర్ శుక్రవారం ఆశీర్వ దించారు. అనంతరము సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి శాలువలతో, శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు. వివాహ మహోత్సవ కార్యక్రమంలో పెద్ద దోర్నాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట. వెంకట రమణారెడ్డి, పళ్ళ. మల్లికార్జున,ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ మజీద్, మాజీ ఎంపీపీ గోనావత్ చిన్న ధర్మానాయక్ ( ఎస్ వి కె పి కాలేజీ ప్రిన్సిపాల్),ఎస్టీ సెల్ నాయకులు గోనావత్ లాల్ నాయక్, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎక్కంటి. వెంకటేశ్వర్ రెడ్డి, అల్లు. రాంభూపాల్ రెడ్డి,ఓ. రమ ణయ్య, కృష్ణారెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులువైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్‌తో మరింత పకడ్బందీ చర్యలు తీసుకుంటాం

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

డ్రోన్ కెమెరాల సహాయంతో చేయబోయే మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే భవిష్యత్తులో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, మున్సిపల్ సిబ్బందికి మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ సర్వేకు కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని, మీ సహకారమే



భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తును ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 కింద వికారాబాద్ మున్సిపాలిటీలో మొట్టమొదటి సారి డ్రోన్ కెమెరాల సహాయంతో డిజిటల్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ తో వికారాబాద్ మున్సిపల్ లో ఎక్కడ ఏమేమి ఉన్నాయో మొత్తం డిజిటలైజ్ చేయడమే కాకుండా, భవిష్యత్తు



తరాలకు ఎలాంటి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ అందించడం జరుగుతుందని అన్నారు. నా ఆధ్వ ర్యంలో ఇంత మంచి కార్యక్రమం జరగడం చాల సంతోషంగా ఉందని అన్నారు. మీ మీ వార్డులలో సర్వే చేయడానికి వచ్చిన డిటిసిపి అధికారులకు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, ఇన్చార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, డిటిసిపి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ అడ్డాలలో, ఐదు రూపాయల, భోజన వసతిని కల్పించాలి

హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 18):

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), హయత్ నగర్ మండల కార్యదర్శి రామావత్ సక్రు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికుల అడ్డా లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏ.ఐ.టీ.యు.సీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు , హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులం దరూ సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకో వాలని సూచించారు.. అలాగే బహుళ అంతస్తుల నిర్మాణాల ద్వారా రెండు శాతం సెస్సు ని కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాల్సిన ప్రభుత్వాలు దారి మళ్ళించడం కార్మికులను విస్మరిం



చడాన్ని ఏ.ఐ.టీ.యూ.సీ గా తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల కోసమే వెచ్చించాలని ప్రమాదం లో మరణించిన కార్మిక కుటుంబాలకు ,ఎక్స్ గ్రేషియా ను ఆరు లక్షల ,నుండి 10 లక్షల, వరకు పెంచాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల కోసం ఆయా కేంద్రాలలో అడ్డ స్థలాలను, కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని, అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, ప్రతి అడ్డా కేంద్రంలో ఐదు రూపాయల భోజనం వసతిని కల్పించాలని, ఎఐటియుసి గా ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, భవన నిర్మాణ కార్మికుల సంఘం హయత్ నగర్ మండల కన్వీనర్ చెంది వెంకట్, క్యాబ్ డ్రైవర్ యూనియన్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి నీలం నాగేష్ గౌడ్, మద్ర శోభన్, మధు రామచంద్రం, స్వరూప, రామకృష్ణ వెంకట్, శ్రీధర్ రెడ్డి రాములు గౌడ్, తోపాటు అడ్డా కార్మికులు పాల్గొన్నారు.

## కొత్త మార్కెట్ కమిటీ పాలకవర్గాల ప్రమాణస్వీకారం: మహేందర్ రెడ్డి

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిధిలోని మర్పల్లి మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా హైదరాబాద్ నుండి మరుపల్లికి విచ్చేసిన వీరికి దేవరంపల్లి, మోమిన్ పెట్, మర్పల్లి గ్రామాల వద్ద గజమాలతో స్వాగతం పలికినారు. మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వై మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా జి మలేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... మొదటగా మరుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ పాలకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గత ఎన్నికల ప్రచారంలో గ్రామ గ్రామాన తిరుగుతూ ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం కుప్పలు తిప్పలుగా అప్పులు చేసింది, ఈ సంక్షేమ కార్యక్రమం చేద్దామన్న అప్పులు, వడ్డీలే అడ్డుపడుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాకు కొద్ది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం ముఖ్యమంత్రి, మంత్రులు కష్టపడుతున్నారని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను ప్రతి గడపకు చేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, తాండూర్, పరిగి నియోజకవర్గాల శాసనసభ్యులు కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, టి రామ్మోహన్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది పిల్లలకు వైద్య పరీక్షలు

### ఇద్దరి పిల్లలను తాండూర్ ఎన్ఆర్సికి రిఫర్

### చిన్న పిల్లలకువయసును బట్టి బాలామృతం ఇవ్వాలి

### సిడిపిఓ వెంకటేశ్వరమ్మ

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధి లో మూడు రోజుల నుండి అంగన్వాడి సెం టర్లలో పిల్లల యొక్క శ్యామ్ మామ్ గుర్తిం చడం కోసం ప్రతి పిల్లల యొక్క బరువును, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడం జరు గుతుందని వికారాబాద్ జిల్లా సిడిపిఓ వెం కటేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లా పరిధిలోని పూడూరు మండల పరిధిలో గత మూడు రోజులుగా శ్యామ్ మామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ ఆకలి పరీక్షను 6 నుండి 18 నెలల లోపు పిల్లలకు 15 గ్రాములు, 19 నుండి 36 నెలల లోపు పిల్లలకు 30 గ్రాములు, 37 నుండి 59 నెలల లోపు



పిల్లలకు 45 నుండి 50 గ్రాముల బాలమృతం 40 నిమిషాల లోపు తినే విధంగా ఈ పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. 40 నిమిషాల లోపు బాలమృతం ప్లస్ తీసుకొని పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో తొమ్మిది మంది పిల్లలను శ్యామ్ మామ్ గా గుర్తించడం జరిగిందన్నారు. తొమ్మిది మంది విద్యార్థులకు ఆకలి పరీక్షలు చేయగా ఇద్దరి పిల్లలను ఎన్ఆర్ సి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. ఏడు మంది పిల్లలకు బాలామృతం ప్లేస్ ఫుడ్ తో, మెడిసిన్‌తో నార్మల్ స్థితిలోకి తీసుకు రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ కళావతి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్లాబ్ పై కప్పు భాగంలో పిచ్చి గడ్డి మొలిచిన పట్టించుకోని అధికారులు

### వ్యవసాయ అధికారి కార్యాలయం బిల్డింగ్ పైకప్పు భాగం పెచ్చులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం బిల్డింగ్ పైకప్పు భాగం పెచ్చులు ఊడిపోయి స్లాబ్ కు ఉన్న సీకులు కనిపిస్తున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు. స్లాబ్ పై కప్పు భాగంలో పిచ్చి గడ్డి మొలిచిన నిమ్మకు నీరు తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పిచ్చి గడ్డి ములగడంతో వర్షం పడినప్పుడు నీరు ఎక్కువసేపు నిలిచి స్లాబ్ పాడైపోయే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని ఆయా గ్రామాల రైతులు



అంటున్నారు. కళ్ళ ముందు సమస్య కనిపిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్లాబ్ పై ఉన్న పిచ్చి గడ్డిని తొలగించి పెచ్చులు ఊడిపోయిన స్థలంలో సరిచేయాలని ఆ గ్రామాల రైతుల కోరారు.



## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఝరాసంగం మండల నూతన కార్యవర్గం ఎన్నిక




**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
ఝరాసంగం మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బేగరి శివ చందర్ యు పి ఎస్, సిద్దాపూర్ మండల అధ్యక్షులుగా పాండు ఎం పి పి ఎస్, మాచునూర్ ప్రధాన కార్యదర్శిగా ధర్మ రాథోడ్ యు పి ఎస్ కృష్ణపూర్ కోశాధికారి నారాయణ ఎంపిపిఎస్, చీలపల్లి తాండ, మహిళ కార్యదర్శి కృష్ణవేణి బర్దిపూర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, నాయకులు కుర్రి చంద్రశేఖర్, బిట్టు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొగడంపల్లీ మండలం ఔరంగనగర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సేవలు షురూ

- సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి కృషితో నెరవేరిన 13 గ్రామాల ప్రజల ఆర్.టి.సి బస్సు కళ
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన 13 గ్రామాల ప్రజలు



**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ నుండి 13 గ్రామాల మీదుగా మొగడంపల్లీ మండలం ఔరంగనగర్ గ్రామం వరకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కృషితో ఆర్.టి.సి బస్సు వేయించడం జరిగింది. దీంతో 13 గ్రామాల ప్రజలు మాట్లాడుతూ మా గ్రామాలకు బస్సు రావడానికి ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఋణపడి ఉంటామని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

## ప్రజావాణిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం**



వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై అవగాహన కల్పించాలని బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నవాబు పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో ప్రతి సోమవారం జరుగుతుందని అవగాహన లేక కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సామాన్య ప్రజలకు అవగాహన కల్పించి వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఏ మండలం ప్రజలు ఆ మండలంలోని ప్రజావాణి కార్యక్ర మంలో వారి సమస్యను తెలుపుకునేందుకు దరఖాస్తులు ఇచ్చే విధంగా ప్రజలలో చైతన్యం కలిగించాలన్నారు. గ్రామాల నుండి ప్రజలు మండల పరిధిలో ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకోవడం లేదని వెళుతున్నారా...? లేక అవగాహన లేక వెళుతున్నారా...? మండల అధికారులు గమనించి ఆయా గ్రామపంచాయతీలలోని ప్రజలకు ప్రజావాణి పై అవగాహన తీసుకురావాలని తెలిపారు.



**నీలగిరి వార్త:**
జై భీమ్ ఎల్లారెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణి బేస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది కళ్యాణి బేస్ ప్రెసిడెంట్గా ఏం నడిపి సాయిలు జనరల్ సెక్రెటరీగా జగ్గకృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎడ్ల కిషన్ మరియు టౌన్ అధ్యక్షుడు రొడ్డ నరేష్ అంబేద్కర్ సంఘం నాయకులు సీనియర్ నీరుడి రమేష్ వెంకటయ్య సాయిలు ఉమా శంకర్ శ్రీనివాస్ రవీందర్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఈకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఎన్నుకోబడిన అధ్యక్షులకు మండల కమిటీ గారి లెటర్ ప్యాడ్ మీద వారి హోదాలు రాసి అందజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. జై భీమ్ జై జై భీమ్

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు విరాళం అందజేత

**రషీద్ ట్రాన్స్పోర్ట్, హైదరాబాద్ యజమాని అబ్దుల్ ఖదీర్...**

**సి సి రోడ్ల పనులను ప్రారంభించిన గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్..**




**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ నియోజకవర్గం మొగడం పల్లి మండలం మాడిగి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్ మాడిగి గ్రామంలో సీసీ రోడ్డు ఆవశ్యకతను ఇదే గ్రామానికి చెందిన రషీద్ ట్రాన్స్పోర్ట్ యజమాని అబ్దుల్ ఖదీర్, హైదరాబాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో వారు వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గాను 10 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. దింతో శుక్రవారం మాడిగి గ్రామములో సి సి రోడ్ల పనులను గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రషీద్ ట్రాన్స్పోర్ట్ యజమాని అబ్దుల్ ఖదీర్, హైదరాబాద్ కు మాడిగి గ్రామ ప్రజల తరఫున, వారి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గఫ్ఫార్, జావీద్ జెజె కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల ర్యాలీ, సభను జయప్రదం చేయండి



**సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపు**



**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ పట్టణంలో సిపిఎం సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జహీరాబాద్ ఈనెల 19-20తేదీల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా నేడు 19న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభలు జరిగే శెట్కార్ ఫంక్షన్ హాల్, పట్టంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా జయరాజు మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలను ప్రజలు, కార్మికులు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ ప్రణాళికను నిర్మించడం జరుగుతుందని, గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు ఆందోళన పోరాటాలు ఉద్యమాలను రూపకల్పన చేయటం జరుగుతుందని, ఈ మహాసభలలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నారని, రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలను జహీరాబాద్ ఏరియా ప్రజానీకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదానికి జహీరాబాద్ సిపిఎం కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి రా%శీ%చందర్, జిల్లా కార్యదర్శి సభ్యులు మాణిక్యం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, నరేష్, మసి, రాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికను సిద్ధం చేశా

**ప్రభుత్వ నిధులు, ఎంఎస్ఎస్ఓ నిధులతో ప్రత్యేక అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం**

**పోచారం,మెదక్ ఖిల్లా, ఏడుపాయలలను టూరిజంగా ఏర్పాటు**

**వంద ఫీట్ల ఎత్తుతో ఏసయ్య, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తా**

**మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు**




**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 18:**
మెదక్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు హావేళి ఘణపురం మండలం కూచన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి మహేందర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు విలేకరులతో మాట్లాడారు.ఈ సమావేశంలో ప్రాథమిక సహకార సంఘం సోసైటీ చైర్మెన్ చిలుముల హన్మంత రెడ్డి,బొజ్జపవన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్, లక్కరు శ్రీనివాస్,శేరి మహేందర్ రెడ్డి,పరుశురాం గౌడ్,బాలకిషన్,మొండి పద్మారావు,శ్రీనివాస్, కిరణ్ గౌడ్,సిరిమల్లె శ్రీను,శ్రీకాంత్, అక్బర్,నాగిరెడ్డి, బూర్గు పల్లి శ్రీనివాస్,రాములు,దమ్ము యాదగిరి,లింగాల సంతోష్, మాజీ సర్పంచ్ దేవ గౌడ్, నర్సింహ్మా రెడ్డి,మాజీ ఎంపిటీసి ప్రవీణ్‌లతో పాటు తదితరులు ఉన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేర్చుతానని ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అభివృద్ధిలో మెదక్ జిల్లాను అగ్రబాగాన ఉండేలా ప్రణాళికను సిద్ధం చేశానన్నారు. మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. మెదక్ నియోజక వర్గంలోని మెదక్ ఖిల్లా,చర్చి, పోచారం అభయారణ్యం, ఏడుపాయల ను ప్రత్యేక నిధులతో ప్రత్యేకత చాటుకునేలా అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఆసియా ఖండంలోనే తరఖ్యాతి గాంచిన చర్చిలో పెద్ద ఏసు ప్రభువు విగ్రహం ఏర్పాటే లక్ష్యం.ప్రపంచఖ్యాతి గాంచిన మెదక్ కెతిడ్రల్ చర్చి దేశానికే తలమానికం అని నియోజక వర్గానికి హైలెట్ గా నిలిచిందని కరువున్న సీమలో కరుణామయుడుగా చర్చి అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తానని చర్చి విషయం ప్రస్తావించిన విలేకరులతో ఆయన మాట్లాడారు.దాదాపు యాభై నుంచి వంద ఫీట్ల ఎత్తున్న ఏసు విగ్రహాని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు.మెదక్ లో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం.మెదక్ పట్టణంలో మిగతా విగ్రహాల కన్న అంబేద్కర్ విగ్రహం చిన్నగా ఉందని అలా కాకుండా జిల్లాలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పేరుకే మెదక్ కాని పదేండ్లలో స్పష్టమైన అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు.కొంటూర్ చెరువు పై మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేస్తానన్నారు.మెదక్%-%చేగుంట రహదారి పై ఉన్న కొంటూర్ చెరువు ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.హైద్రాబాద్ ప్రధాన రహదారి కాబట్టి ట్యాంక్ బండ్ లాగా ఏర్పాటు చేసి మహనీయుల విగ్రహాలతో పాటు మెదక్ ప్రజలకు పెన్నిదిగా నిలిచిన కేవల్ కిషన్ విగ్రహంతో పాటు ప్రజల అభ్యర్థన మేరకు ఆయా విగ్రహాలను ఏర్పాటు చేద్దామని ఆయన హామినిచ్చా రు.పోచారం అభయారణ్యం తో పాటు పోచారం డ్యాం ను అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.మెదక్ ఖిల్లా అభివృద్ధికి కూడా నిధులు తెస్తానని తెలిపారు. ఏడుపాయల దేవస్థానం అభివృద్ధిని కనివినీ ఎరుగని రీతిలో ఈ ఐదేండ్ల పాలనలో చేస్తానని తెలిపారు.అలాగే మెదక్ పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ ల సుందరీకరణ పనులు పూర్తి చేస్తానని ఆయన హామినిచ్చారు.మెదక్ చౌరస్తాల విషయంలో కొంత ఆలస్యం జరిగినా ప్రత్యేక నిధులతో చౌరస్తాల అభివృద్ధి తో పాటు వెల్ కం మెదక్ బోర్డును ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి మెదక్ పట్టణం నోచుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోనే మెదక్ నియోజక వర్గం హైలెట్ గా నిలిచేలాగా ప్రణాళికలు రూపొందించా మని తెలిపారు. మెదక్ నుండి తరలిపోయిన అన్ని కార్యాలయాలను ఎన్నికల్లో హామిలో భాగంగా మెదక్ కు రప్పిస్తానని ఆయన అన్నారు.అందులో భాగంగా యుద్ధప్రాతిపదికన కన్సర్ వేటర్ ఆఫ్ ఫారెస్ట్,అసిస్టెంట్ డైరెక్టర్,డ్రగ్స్ అండ్ కెమిస్ట్రి ఏర్పాటు విషయంలో ముఖ్య మంత్రితో పాటు మంత్రుల దృష్టికి తీసుకెళ్ళా నని,ఆయా మంత్రులకు కూడా లేఖలు పంపించానని అవి త్వరలోనే మీడియా సమక్షంలో తెలుపుతానని ఆయన అన్నారు.తరలిన జింకలను కూడా తీసుకువస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.అలాగే తరలి పోయిన పి.జి.కళాశాలను ఏర్పాటు చేస్తానని ఆయన హామినిచ్చారు.వైద్య విషయంలో మెదక్ కు మెడికల్ కళాశాలను రప్పించడంలో క్రియాశీల పాత్ర పోషించానని,జిల్లా ఔషద గిడ్డంగి కేంద్రంను కూడా మెదక్ కు తీసుకువచ్చానని, గతంలో సంగారెడ్డికి వెళ్ళి మందులు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.కూచన్ పల్లి లో ఎస్.సి.సి. సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా.కూచన్ పల్లి విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు ఎస్.ఎస్.సి. సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామస్థులకు హామినిచ్చారు. వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా పంట చేతికి రాకముందే ప్రతి గింజ ను కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.త్వరలోనే మెదక్ జిల్లాకు రెసిడెన్షియల్ పాఠశాలలు మెదక్ జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకురాను న్నట్లు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని, లేఖను కూడా అందజేశానని ఆయన అన్నారు.వచ్చే విద్యాసంవత్స రానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భవాని మాత పలకి ఊరేగింపు



**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ పట్టణ పరిదిలోని గడి విధి లో నుండి మొగుడంపల్లి చౌరస్తా నందు గల కాళికా మాత అమ్మవారి మందిరం కు భవాని మాత పల్లకిని ఊరేగింపుగా ఆలయ పూజారి రాజు స్వామి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ పల్లకి సేవ ఉరేగింపుగా తీసుకుని కాళికా మాత మందిరం కు చేరుకున్నారు. ఈ పల్లకి సేవా కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు, జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రజలు అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగన్న, నాగేష్, నరేష్, రాజు, నర్సింలు, అంజి, సాయి, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు జరపకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరి కాదు

**బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్**



**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రం లోని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదని వాటికి మరొకసారి సవరణ చేయాలని బిజెపి న్యాల్కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయంపై బిజెపి నాయకులు న్యాల్కల్ మండలం ఎంపీడీవో రాజశేఖర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవో ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు లబ్ధిచెందకుండా ఇష్టానుసారంగా కమిటీలు వేయడం సరికాదానికి అన్నారు. ఇందిరమ్మ కమిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లను ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా ఎలా నిర్ధారిస్తారని పంచాయతీ కార్యదర్శుల నడవడిక పై ఆరా తీయాలని గ్రామ సభలు నిర్వహించకుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. గ్రామ సభలు లేకుండా కమిటీలు వేస్తే కచ్చితంగా అవకతవకలు, కుంభకోణాలు జరిగే పరిస్థితి ఉండకపోలేదన్నారు. గ్రామసభ ద్వారానే ఇట్టి కమిటీలను వెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎంపీడీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండలం ప్రధానకార్యదర్శి మల్లేష్ గంగ్వార్, మండలం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మరెడ్డి నవీన్ కుమార్, శివరాజ్, సునర్ విష్ణు, ఉప్పరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతు హక్కుల సాధన సమితి కార్యవర్గ సమావేశం పూర్తి...



**జహీరాబాద్:**
రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చిట్టెంపల్లి బాలరాజ్ శుక్రవారం ఓ ప్రముఖ హెూటల్ లో రైతు హక్కుల సాధన సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఝరాసంగం మండల రైతు హక్కుల సాధన సమితి సహాయ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతు హక్కుల సాధన సమతి 95 రోజులలో ఐదు మండలలో కమిటీలు పూర్తి చేసినట్టు తెలియజేశారు.

## దయనీయ స్థితిలో జహీరాబాద్ లైబ్రరీ...




**జహీరాబాద్ నీలగిరి వార్త 18:**
జహీరాబాద్ పట్టణంలో మునిసిపాలిటీ సమీపంలో లైబ్రరీ ఉంది. ప్రస్తుతం ఈ లైబ్రరీ ఎంతటి దయనీయ పరిస్థితుల్లో ఉందంటే దానికి కిటికీలు సైతం సరిగా లేవు. లోపల పాఠకులు కూర్చోవడానికి సరైన కుర్చీలు, ఫ్యాన్లు కూడా లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడే ఈ లైబ్రరీని వేరొక చోట ప్రశాంతమైన వాతావరణంలో నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## దేశానికి నిజమైన స్వాతంత్ర్యం పేదరిక నిర్మూలన

**బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో



ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వాలకు విన్నపం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో జనాభాలోసగం కంటే కూడా అత్యధిక పేదరికం కలిగిన దేశం మన భారతదేశం. పేదరికం పోవాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. పేదరికం పోవాలంటే నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలి. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సమాజంలో అసమానతలు పోవాలి. పేదరికం పోవాలంటే పేదలకు వెనుకబడిన వర్గాలకు వ్యాపార రంగంలో పెట్టుబడులు అందించాలి. ప్రభుత్వాలు పేదరికం పోవాలంటే పేదలు ధనికుల మధ్య తేడాలు పోవాలి. అందరికీ గౌరవం దక్కాలి. ప్రభుత్వాలు పేదల పట్ల చిత్తశుద్ధితో అనేక పథకాలు ఆవిష్కరించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్‌కు కంప్యూటర్లు, ఫర్నీచర్‌ల కొరకై 2,52,500 అందించిన జాయ్ అలుకాస్

**పాల్గొన్న కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త , రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాయ్ అలుకాస్ సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. జాయ్ అలుకాస్ వారు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు అక్షరాల రూ. 2,52,500/- రూపాయల నిధులతో కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సదుపాయాలను సమాకూర్చారారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు సమక్షంలో జాయ్ అలుకాస్ చందానగర్ బ్రాంచ్ మేనేజర్ రతీష్, అకౌంట్ మేనేజర్ ప్రశాంత్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..పేద విద్యార్థులు చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాయ్ అలుకాస్ వారు మంచి ఆలోచన తో ముందు రావడం చాలా సంతోషకరమైన విషయమని వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం రత్నప్రభ, ఉపాధ్యాయులు భాస్కర్ యాదవ్, బల్వంత్ రెడ్డి, వీరేశం, లక్ష్మి, ఉదయ కుమారి, కరుణ, ధనలక్ష్మి, రవీందర్, శ్రీనివాస్ సందయ్య నగర్ ప్రెసిడెంట్ బస్వరాజ్, నెహ్రూనగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన రాజేష్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయమని అట్టి పేరును కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణం అంబేద్కర్ భవనం లో నిర్వహించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన, రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు గ్రంథాలయ చైర్మన్గా నియమించడం జరిగిందన్నారు. విద్యకు నిలయం వికారాబాద్ జిల్లా పెట్టింది పేరని, జిల్లా గ్రంథాలయ పేరు ప్రతిష్టలను అలాగే కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన నిధులు తీసుకురండి సహకారం అందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి నిరాశ కలగకుండా కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి ఎంత కావాలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సేవలు అన్ని గ్రామాలకు తీసుకువెళ్లే విధంగా అభివృద్ధి పథంలో పని చేయాల్సిందిగా కోరారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతం కనుక ప్రతి గ్రామంలో ప్రతి పేద వారికి గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. తాను కూడా గ్రంథాలయంలో చదివానని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తాను లైబ్రరీలో చదివానని ప్రశాంత వాతావరణం లో అన్ని పుస్తకాలు చదివే వీలు ఉంటుందని, ఉన్నత స్థానం చేరుకోవడానికి గ్రంథాలయంలో చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అందరూ గ్రంథాలయ పుస్తకాలు చదవాలని, కొత్త పుస్తకాలు, కొత్త భావాలతో యువతకు సందేశం ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బి మనోహర్ రెడ్డి, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, ఆర్డీవో వాసు చంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ అడ్డాల దగ్గర కనీస వసతులు కల్పించండి



**ఏ ఐ టి యు సి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చందు యాదవ్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఏ.ఐ.టీ.యూ.సీ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కే ఖాసీం గారి ఆధ్వర్యంలో కార్మికుల అడ్డాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ.ఐ.టీ.యూ.సీ రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణం సంఘం ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ ఏ ఐ టి యు సి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ కూడా సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే బహుళ అంతస్తుల నిర్మాణాల ద్వారా రెండు శాతం సెస్సు ని కార్మికుల సంక్షేమం కోసం,మె ఖర్చు పెట్టాల్సిన ప్రభుత్వాలు దారి మళ్ళించడం కార్మికులను విస్మరించడాన్ని ఏ.ఐ.టీ.యూ.సీ గా తీవ్రంగా ఖండిస్తున్నాం, భవిష్యత్తులో సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల కోసమే హెచ్చించాలని ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు ,ఎక్స్ గ్రేషియాను ఆరు లక్షల ,నుండి 10 లక్షల, వరకు పెంచాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల కోసం ఆయా కేంద్రాలలో అడ్డాస్థలాలను, కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని, అర్హులైన కార్మిక సోదరులందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి, ప్రతి అడ్డా కేంద్రంలో ఐదు రూపాయల భోజనం వసతిని కల్పించాలని, ఎఐటియుసి గా ప్రభుత్వాన్ని కోరుచున్నాము ,ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు స్వామి కే శివకుమార్ అడ్డా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందడం అభినందనీయం

**విద్యార్థులను శాలవాతో సత్కరించి అభినదించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ప్రెసిడెంట్ శ్రీ కృష్ణ రావు కుమారుడి పిల్లలు మనవడు జయ గోపాల్ క్రిష్, అపోలో ఆసుపత్రి, మనవరాలు కృష్ణ కామినేని ఆసుపత్రి, మనవరాలు సౌమ్య మహబూబ్ నగర్ ఆసుపత్రిలో వైద్య విద్య ను అభ్యసించడానికి ప్రవేశం పొందడం జరిగినది. ఈ సందర్భంగా వారికి శాలవతో సత్కరించి ప్రత్యేకంగా అభినదించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సంధర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురు ఎంబిబిఎస్‌లో ప్రవేశ పొందడం చాలా అభినదించదగ్గ విషయం అని, కృష్ణ రావు ని వారి మనవడు మనవరాలను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పట్టుదలతో కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేశారు అని. వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను అని , వైద్య వృత్తి ని ఎంచుకొని సమాజంలో గొప్ప వృత్తి ,ప్రాణం పోసే డాక్టర్ వృత్తి గొప్పది అని , బాగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు గల డాక్టర్ లుగా సమాజంలో సేవ చేయాలని పేద వారికి, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించెలాని పి ఏ సి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. విద్యార్థులు, యువత తాము ఎంచుకున్న మార్గాలలో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , ఎంచుకున్న మార్గాలలో సడలని పట్టుదల , కృషి ఉంటె సాదించలేనిది ఏది లేదు అని ,భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు వారి పిల్లల అభిరుచులకు తగ్గట్టు శిక్షణ ఇప్పిస్తే వారు ఎంచుకున్న రంగాలలో అద్భుత ఫలితాలు సృష్టిస్తారు అని ,ఉన్నత శిఖరాలను అధిరోహించి మన దేశ ఖ్యాతిని నలు దిక్కుల విశ్వవ్యాప్తం చేస్తారని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమములో ఆల్విన్ కాలని ఫేస్ 2 ప్రెసిడెంట్ కృష్ణారావు, కట్టశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడిని సేవకుడిగా గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ

**- ప్రజా సేవకు పట్టం కడుతూ డాక్టరెట్ ప్రధానం చేయనున్న జిహెచ్ పియూ**

**- నేడు పాండిచ్చేరిలో డాక్టరెట్ అందుకొనున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వ్యాపారాన్ని వృత్తిగా చేసుకొని ఆర్థికంగా ఎదిగిన వారు సమాజంలో కోకొల్లలు, కానీ సంపాదనలో ఎంతో కొంత తిరిగి ఇచ్చేవారు చాలా అరుదు, రెండో కోవకే చెందుతారు పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి , వ్యాపారంలో రాణిస్తూ వచ్చిన దాంట్లో సామాజిక సేవకు, రాజకీయ సేవ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రఘువీర్ అనే పేరులోనే వీరత్వం ఉంది, ఆపదలో వస్తే అదుకునే చేయి, కష్టాల్లో ఉంటే ధైర్యం పోసే గుండె, అర్థరాత్రి అయినా, అపరాత్రి అయిన అన్నా అని పిలిస్తే నేను ఉన్న అనే నిష్కల్మషమైన మనస్సు, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం, మేడలో కండువా వేస్తేనే కొందరి పక్షం ఆ కండువా తీస్తే అందరి పక్షంగా అందరి మన్ననలు పొందుతూ జన హితమే తన యొక్క జీవితా పరమావధిగా ప్రజా సేవే తన ధ్యేయంగా ప్రజల బాటలో ప్రజల కొరకు నిర్విరామ కృషి చేస్తున్న సేవా తత్పరుడు, నిత్య చైతన్య దీప్తి పనిలో అగ్రస్థానం...!

నడవడికలోహుందాతనం..!
మాటల్లో మాధుర్యం...!
చేతలో చిరస్మరనియం...!
ఎంతఎదిగిన ఒదిగి ఉండే విధానం...!
చిరునవ్వుతో పలకరించే గొప్పగుణం...!
కల్మషం లేని నవ్వు...!
స్వార్థం లేని మనసు...! కలిగిన మా అన్న పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి డాక్టరేట్ అందుకుంటున్న



## అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే నియంత్రించాలి: జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి




**ప్రజా వినతులపై తక్షణమే స్పందించాలి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో :

అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించవద్దని వాటి విషయంలో కఠినంగా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు ఎటువంటి తప్పిదాలకు పాల్పడ్డా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. జోన్ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగంపై జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ స్థాయిలో ఎస్టీఎఫ్‌ల పనితీరు, కోర్టు కేసులు,ఆర్‌టీఐ, లోకాయుక్త, రహదారి విస్తరణ, టీఎస్ బీపాస్లో అనుమతుల ప్రక్రియ, పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుంచి వచ్చే వినతులు, ప్రభుత్వ స్థలాలు, జీహెచ్‌ఎంసీ పార్కులు, ఫుట్ పాత్‌ల, నాలాల ఆక్రమణలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్‌సీ మాట్లాడుతూ టీఎస్ బీపాస్ ద్వారా అనుమతుల జారీని ప్రభుత్వం సులువు చేసినందున నిర్మాణ దారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చి తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసారు. నిర్మాణాలకు సంబంధించిన కోర్టు కేసులలో కౌంటర్‌లను సకాలంలో ఫైల్ చేయాలని, ఏమాత్రం జాప్యం లేకుండా చూడాలని జడ్‌సీ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా రహదారి విస్తరణను ప్రాధాన్య తగా చేపట్టాలని, ఇందుకోసం ఆస్తుల గుర్తింపు, సేకరణను వేగవంతం చేయాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న స్థలాలలో ఎట్టి పరిస్థితులలో నిర్మాణాలు జరగవద్దని, పర్యవేక్షణ ,చర్యల పరంగా నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉపేందర్‌రెడ్డి హెచ్చరిం చారు. నిర్మాణాల పరంగా క్షేత్రస్థాయిలో తగు తనిఖీలను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, కార్యాలయాలలో కూర్చుని అను మతులు మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని జడ్‌సీ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్యామ్‌కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్లు, న్యాక్ ఇంజినీర్లు, ఎస్టీఎఫ్ అధికారులు, చైన్‌మన్లు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలి

**టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్,నరేందర్ గౌడ్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



2024 డీఎస్సీ,ద్వారా నియాకమైన ఉపాధ్యాయులతో పాటు అదనంగా పాఠశాలలో పనిచేస్తున్న విద్య అకాడమిక్ ఇన్ స్పక్టర్లను మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు సర్దుబాటు చేపట్టాలని మండల విద్యాధికారికి టీ ఎస్ యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గౌరారం గోపాల్ మాట్లాడుతూ మండలంలోని యుపిఎస్ పాఠశాలలు వడిచర్ల, బురాన్పూర్, ఎన్కేపల్లి కొత్తూరు,నాందాపూర్ ఏరుపమల్ల తదితర పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. వృత్తిలోకి ప్రవేశించిన నూతన ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సలహాలు సూచనల కొరకు శిక్షణ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. నూతన ఉపాధ్యాయులకు రావలసిన ఎంప్లాయి ఐడి,ప్రాన్ నంబర్ కేటాయింపులకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని, ఉపాధ్యాయుల తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.



ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్18):

తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమితులైన రిటైర్డ్ ప్రొఫేసర్ ఇటిక్యాల పురుషోత్తంని ,రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని ఉన్నత విద్యామండలి కార్యాలయానికి వెళ్లి పురుషోత్తం ని శాల్వతో సన్మానించి అభినందనలు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి బీమగాని మహేష్ గౌడ్ ,పోలే సురేష్ ఉన్నారు.

## వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని వడ్డెర కాలనీ 42వ వార్డులో ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ స్కూల్ చుట్టు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహారం గురించి అడిగి తెలుసుకొన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలని స్కూల్ యాజమాన్యానికి సూచించడం జరిగింది. అలాగ్ పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటం లేకపోవడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్ తెప్పించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఈఓ ఎల్లయ్య, కౌన్సిలర్లు. చాట్ల వంశీకృష్ణ, పాత శివ కృష్ణమూర్తి, శానిటైజర్ ఇన్స్పెక్టర్ పర్వేజ్ పాల్గొన్నారు.



నీలగిరి వార్త:

జై భీమ్ ఎల్లారెడ్డి మండలం కుక్కకొండ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విలేజ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది విలేజ్ అధ్యక్షులుగా అల్లపురం సాయిలు ప్రధాన కార్యదర్శి నడిమి దొడ్డి గంగారం ఉపాధ్యక్షులుగా దర్శనాలు సైదులు కోశాధికారిగా నడిమి దొడ్డి సుదర్శన్ గారిని ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కత్తి పద్మారావు డివిజన్ సెక్రెటరీ బి మహేందర్ ఎల్లారెడ్డి మండల్ ప్రెసిడెంట్ ఎడ్ల కిషన్ సెక్రెటరీ శివనందం టౌన్ ప్రెసిడెంట్ రోడ్డ నరేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబేద్కర్ వాదులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

**రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్**



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కల్లుగీత, వృత్తి రక్షణ, వృత్తిదారుల హక్కుల సంక్షేమం కోసం 1957 లో వరంగల్ జిల్లా గార్లలో ఏర్పడిన ఈ సంఘం గీత కార్మికుల కోసం చారిత్రత్మక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వేలం విధానం రద్దు చేయబడిందని కల్లుగీత సహకార సంఘాలు, టి ఎఫ్ టిల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. చెట్టు పై నుంచి పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రే షియా, పెన్షన్, వన పెంపకానికి భూమి గీత వృత్తి అధికరణకు ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య మాట్లాడుతూ ఆదివారం అక్టోబర్ 20 తారీకున ధర్మ బిక్షం భవన్లో జరిగే 67 వార్షికోత్సవానికి గీతా కార్మికులందరూ వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, నాయకులు రెడీమల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశానుసారం చెక్కు పంపిణీ చేసిన లక్ష్మణరావు ఠాకూర్



**నీలగిరి వార్త,**
నాగిరెడ్డిపేట్ గ్రామనికి చెందినటువంటి గుండెబోయిన అనిల్ కుమార్ కు మన ప్రియతమ నేత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్మోహన్ గారి చొరవతో 60000 సీఎంఆర్ఎఫ్ చెక్ రిలీజ్ చేయించడం జరిగింది. ఈ యొక్క చెక్కును అనిల్ కుమార్ ఇంటి వద్దకు వెళ్లి నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మదన్మోహన్ ఆదేశాల మేరకు వెళ్లి చెక్కును అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు ఠాగూర్ వర్కింగ్, ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయగౌడ్ మన్నే వెంకట్ శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ అధ్యక్షులు షకీల్ యువత అధ్యక్షుడు రాజు మన్నె మల్లేశం హనుమాన్లు భీమయ్య రాజు కిష్టయ్య నర్సింలు సందీప్ శ్రీను కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో అడ్మిషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాల కలెక్టర్లు, ఐ. టి. ఐ. ప్రిన్సిపల్స్ తో కార్మిక, ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి విస్తృత ప్రచారం చేసి వెంటనే అడ్మిషన్స్ పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐ.టీ. ఐ. ప్రిన్సిపల్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఐ.టీ. ఐ. కన్వీనర్ జి. ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సిబ్బంది ఆర్థిక సహాయం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో కూలి పని చేసుకుంటూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాసం ప్రసాద్ కుటుంబానికి స్థానిక ప్రాథమిక పాఠశాల ఎన్గల్ ఉపాధ్యాయ సిబ్బంది 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ప్రసాద్ కి ఇద్దరు ఆడపిల్లలు ఒక అమ్మాయి ప్రాథమిక పాఠశాలలో తమ విద్యార్థి అని తెలుసుకుని వారు చాలా పేదరికంలో ఉన్నారని అంత్యక్రియలకు కనీసం డబ్బులు లేకపోవడంతో ఉపాధ్యాయులు వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఇక్కడ ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు భూక్య అమృతలాల్ వంగ తిరుపతి గుండి శ్రీలత మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ కుసుంబ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# యథేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ దందా !

**- రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న బియ్యం**
**- సీరియస్‌గా అడ్డుకట్ట వేయలేకపోతున్న పోలీసులు**






**నీలగిరి వార్త పాలకీడు**
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ పిడిఎఫ్ బియ్యం పక్కదారి పడితే పీడీ యాక్ట్ లు నమోదు చేయాలనీ , ఎక్కడ కూడా అక్రమాలకు తావు లేకుండా అర్హులైన వారికి పిడిఎఫ్ బియ్యం అందాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కానీ దానికి విరుద్ధంగా కొంతమంది దళారులు పిడిఎఫ్ బియ్యాన్ని కొని అక్కడక్కడ బస్తాలలో మూటలు కట్టి ఒక స్థావరం చూసుకొని ఆ మూట్టలను అక్కడ దాచిపెట్టి రాష్ట్ర సరిహద్దుల ను దాటిస్తున్నారు. అని తెలుసుకున్న పోలీస్ లు ఆ ముఠాపై నిగాబెట్టి సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో సుమారు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుడుగుంట్ల పాలెం, మూసిగొడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాలకు సంబంధించిన సుమారు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రెండు ట్రాక్టర్లపై తరలిస్తున్న వ్యక్తులను పాలకీడు పోలీస్ స్టేషన్ వారు పట్టుకోవడం జరిగింది. ఇట్టి విషయంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు పాలకీడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము, అని పాలకీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మి నరసయ్య వివరణ ఇచ్చారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**ఆర్డీవో శ్రీనివాసులు**





**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఆర్డీవో శ్రీనివాసులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గ్రేడ్ 'ఏ' వన్ ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ ధాన్యానికి 2300 రూపాయలు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, తాహసిల్దార్ కె. నాగేందర్,సివిల్ సప్లై డిటి రాజశేఖర్, సీఈవో పులిచింతల నరేందర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు దేవరం మల్లేశ్వరి,రాయల వెంకటేశ్వర్లు,గోసుల శ్రీనివాసు,లచ్చిరాం నాయక్,మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల వీరయ్య,జక్కుల శంభయ్య,నాయకులు జక్కుల మల్లయ్య,రైతులు,మార్కెట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

**- రక్త దానానికి యువకులు ముందుకు రావాలి**
**- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఈ ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 01వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,15 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ లు రావడం జరుగుతుందని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు, ఎస్ ఆర్ కె డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ దత్తాద్రి,రాజు లు పాల్గొనడం జరిగింది.

# ఆలయ రిజిస్ట్రేషన్, ట్రస్ట్‌ను రద్దు చేయాలి

**- కమిటీ సభ్యులకు సమాచారం లేకుండా రిజిస్ట్రేషన్**
**- సమావేశానికి గైరాజరైన నలుగురు సభ్యులు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివేకానంద కాలనీలో గల శ్రీ వీరాంజనేయ ఆలయానికి సంబంధించిన స్థలాన్ని ట్రస్టుకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని, నూతన ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సభ్యులు పూర్వాధ్యక్షులపై అతనితో పాటు ఆ నలుగురిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ నూతన కమిటీ సభ్యులతోపాటు భక్తులు శుక్రవారం ఆలయ కమిటీలో సమావేశం ఏర్పాటు చేసి వారిని ఆహ్వానించగా వారు హాజరుకాక పోవడంపై పలు అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీతారామాంజనేయ దేవస్థానం న్యాయ సలహాదారులు లాయర్ సీతారాములు, లాయర్ నాగభూషములు మాట్లాడుతూ సర్వే నెంబర్ లేకుండా రిజిస్ట్రేషన్ అధికారి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని అలాగే కమిటీ సభ్యులను భక్తులను సంప్రదించకుండా ట్రస్ట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఏర్పాటు చేయడంతో పాటు గుడికి సంబంధించిన స్థలాన్ని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని అన్నారు. వీటన్నిటికీ సమాధానం చెప్పాలని శుక్రవారం సమావేశం ఏర్పాటు చేస్తే సమావేశానికి కేవలం పూర్వ అధ్యక్షులు షేర్లరాములు మాత్రమే హాజరై మిగిలిన నలుగురు రాకపోవడంపై పలు అనుమానాలు వస్తున్నాయన్నారు. గుడి ఏ ఒక్కరి సొత్తు కాదని ఎవరు సేవ చేసినారు సేవగానే గుర్తించాలని వార్డు సభ్యులు మోటూరి శ్రీకాంత్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా షేర్లరాములు అధ్యక్షులుగా కొనసాగుతూ గుడికి సంబంధించిన వివరాలని అయిన వద్దనే ఉన్నాయని గత మూడు నెలల క్రితం నూతన కమిటీని ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం అయి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి లెక్కలు చూపెట్టక పోవడం, అలాగే నిల్వ ఉన్న డబ్బులను ఇవ్వకపోవడం ఏమిటని కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వెళ్లి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని షేర్లరాములు కమిటీ సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో ఆలయ ముఖ్య సలహాదారులు అలిమీ శెట్టి లక్ష్మరాజం, ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ అశోక్ గుప్త, కార్యదర్శి నాగేల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి తమ్మి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు లభించిన గుర్తింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు గుర్తింపు లభించింది అని అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నిట్టు వేణుగోపాలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ నుంచి అధికారికంగా లెటర్ తమకు అందింది అన్నారు. దీనిని 2018లో అసోసియేషన్ ప్రారంభించామని దీనికి ఉపాధ్యక్షుడిగా మహిపాల్ జైన్, కార్యదర్శిగా సురేష్ కొనసాగుతున్నారని తెలిపారు.



# ఏవోగా శివ



**నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 18:**
నూతన మండల వ్యవసాయ అధికారిగా బండారుశివ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు.

# హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థశిక్షణ శిబిరం ముగింపు వేడుకలు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గత 15 రోజుల పాటు కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు శనివారం సిరిసిల్ల లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు పున్నంచందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్ జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య హాజరౌతున్నట్లు తెలిపారు.ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పున్నంచందర్ పేర్కొన్నారు.ఈ శిక్షణ శిబిరంలో కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్ర సాములో నైపుణ్య పరీక్షలను నిర్వహించి సర్టిఫికెట్ లు ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలికలకు మహిళలకు మెడల్స్ ప్రధానంచేస్తున్నట్లు వివరించారు.



**నీలగిరి వార్త**
నాగిరెడ్డిపేట్ మండలంలో హెడ్ క్వార్టర్‌లో ఏఎంసీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు వెంకంపల్లి లింగంపల్లి బంజారా తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది ఏఎంసీ ఎల్లారెడ్డి డైరెక్టర్ నాగేశ్వర్ హరిప్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మైనార్టీ మండల అధ్యక్షులు హిమాం గణేష్ సొసైటీ చైర్మన్ దుండిగళ్ళ నరసింహులు వైస్ చైర్మన్ రాజిరెడ్డి గుర్రాల సిద్ధిరాములు సొసైటీ డైరెక్టర్లు రామకృష్ణ హరినాయక్ సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ విచారణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారనే ఆరోపణలపై గురువారం ఆర్టీసి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కామారెడ్డి ఆర్టీసీ డీఎం, అసిస్టెంట్ డీఎంల తీరుపై విచారణ చేపట్టినట్లు సమాచారం. ఇటీవల కామారెడ్డి జేఏసీ కన్వీనర్, న్యాయవాది జగన్నాథం, కోకన్వీనర్లు సిద్ధిరాములు, నర్సింహారెడ్డి.. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, రవాణా శాఖ మంత్రి, టీజీఎస్‌ఆర్టీసీ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్లకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ విషయం బహిర్గతం కాకుండా ఆర్టీసీ డీఎం, అసిస్టెంట్ డీఎంలు జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. అయితే విచారణకు వచ్చిన విజిలెన్స్ అధికారులను వారు మేనేజ్ చేశారా లేక చర్యలు తీసుకుంటారా వేచి చూడాల్సిందే.

# జూనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా నియమితులైన పసుల కృష్ణా

**మర్యాద పూర్వకంగా కలసిన బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా నియమితులైన పసుల కృష్ణా ని మర్యాద పూర్వకంగా కలసిన వేములవాడ రూరల్ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ముష్కము శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.